
మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 119 | గురువారం | 16 - 10 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## నగరూరు వారింట నేతల సందడి

4లో..



# పకడ్బందీగా ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు

## – పీఎం ప్రొగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16 ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్ననేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామని సీఎం ప్రొగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రధాని పర్యటనపై వీర పాండియన్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితర ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని పర్యటన ఏర్పాట్లను వీరపాండియన్ సీఎంకు వివరించారు. హెలిప్యాడ్ ఏర్పాట్ల వివరాల గురించి, బ్యాక్ డ్రాప్ డిజైన్ గురించి ముఖ్యమంత్రికి వివరించారు.రీ హార్సల్ కార్యక్రమం నిర్వహించుకుంటు న్నామన్నారు. ప్రజలకు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయం, తాగు నీటి సరఫరా గురించి






వివరించారు. పీఎంకు సంబంధించి మూడు, సీఎంకు సంబంధించి రెండు హెలిప్యాడ్ నిర్మాణాలు వంద శాతం పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..... సీఎంకు వివరించారు. బ్యారికెడింగ్, పార్కింగ్, విద్యుత్ సరఫరా, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఐఏఎస్ అధికారి దినేష్, విజయ సునీత, ఢిల్లీ రావు, శౌర్యమాన్ పటేల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ కర్నూలుకు రాక నేడే

- అధికారులు అప్రమత్తంగా మెలగాలి
- ప్రణాళిక ప్రకారం సమన్వయంతో విధులు నిర్వర్తించాలి
- ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి
- పీఎం పర్యటనపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సమీక్ష



మనగళం, కర్నూలు క్రైం : ప్రధాని నరేంద్ర మోడీ నేడు(గురువారం) ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు... అధికారులు అప్రమత్తంగా మెలగాలని అని డీజీపీ హరిష్ కుమార్ గుప్తా పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ప్రత్యేకించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అడిషనల్ డీజీ ఎన్.మధుసుధన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితర ఎస్పీల తో ప్రధాని పర్యటనపై డీజీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రధాని పర్యటన మినిట్ టు మినిట్ ప్రొగ్రామ్, రూట్ మ్యాప్, రాగమయూరి బహిరంగ సభ, గూగుల్ జియో మ్యాప్ ను తెరపై చూపిస్తూ డీజీపీకి వివరించారు. ప్రధాని పర్యటనలో చేపట్టిన భద్రతా చర్యల ఏర్పాట్లను వివరించారు. బందోబస్తు విధులు నిర్వహించే ఐపీఎస్ అధికారులకు ఈ సందర్భంగా డీజీపీ దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బహిరంగ సభకు ఎక్కడి నుండి ఎన్ని బస్సులు వస్తున్నాయనే ప్రతి విషయం పై అవగాహన ఉండాలని సూచించారు. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇంఛార్జ్ ఐపీఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్ షో ఉన్నచోట బ్యారికేడ్స్, రోప్ పార్టీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరం అయితే వాలంటీర్ల సహకారం తీసుకోవాలన్నారు. మ్యాన్ ప్యాక్ లలో ఉన్న ఛానెల్ ని ఇయర్ ఫోన్స్ కు కనెక్ట్ చేసుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కి, పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్ళింపు, కాన్వాయ్ లు, ఎయిర్ పోర్టు, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభకు ఇరువైపుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా బస్సులు, ఆటోలు రోడ్డు పై ఆపకుండా ప్రక్కకు ఆపే విధంగా చూసుకోవాలని సూచించారు. అడిషనల్ డిజి ఎన్. మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట్ల, నన్నూరు టోల్ గేట్ దగ్గర అత్యవసరం అయితే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్ షో ఉన్న చోట పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్న ప్రజలు లేచి నిలబడి గుమిగూడకుండా, వెనుక ఉన్న ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలన్నారు. బహిరంగ సభ వద్ద మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష్ణ కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, కృష్ణ కాంత్ పటేల్, సీతారాం,పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి,శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి , దేవరాజ్, సుమిత్ సునీల్ , కమాండెంట్ ఆనంద్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీ లు, డీఎస్పీలు పాల్గొన్నారు.



# రన్నింగ్ ట్రైన్‌లో మహిళపై దారుణం

మన గళం, అమరావతి : గుంటూరులో రైలులో ప్రయాణిస్తున్న మహిళపై ఘోరమైన అఘాయిత్యం జరిగింది. రైలులో ఒంటరిగా ఉన్న మహిళను ఓ 40 ఏళ్ల వ్యక్తి కత్తితో బెదిరించి ఆమెకు చెందిన సెల్‌ఫోన్, డబ్బులు దోచుకోవడమే కాక, రన్నింగ్ ట్రైన్‌లోనే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణం అనంతరం నిందితుడు రైల్వే స్టేషన్ వద్ద ఆగగానే పారిపోవడంతో బాధితురాలి పరిస్థితి తీవ్రంగా ఉంది. వివరాల ప్రకారం, బాధితురాలు రాజమహేంద్రవరంలోని సంత్రగచి స్పెషల్ ట్రైన్‌లో హైదరాబాద్ చేరేందుకు ఎక్కింది. గుంటూరు చేరే సమయానికి ఆమె ప్రయాణిస్తున్న బోగీ ఖాళీగా ఉండటంతో నిందితుడు ఆమె ఒంటరిగా ఉన్న విషయంలో గా వ్యవహరించాడు. కత్తితో బెదిరించి ఆమె హ్యాండ్‌బ్యాగ్, డబ్బులు, సెల్‌ఫోన్ తీసుకున్న నిందితుడు, రన్నింగ్ ట్రైన్‌లోనే దారుణం ముచ్చటించాడు. రైలు పెదకూరపాడు రైల్వే స్టేషన్ వద్ద ఆగగానే నిందితుడు అక్కడి నుంచి పారిపోవడం గమనార్హం. చర్లపల్లి చేరుకున్న బాధితురాలు జాతీయ రైల్వే పోలీస్ (జీఆర్పీ) అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, నడికుడి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతానికి పోలీసులు నిందితుడిని గుర్తించడానికి మరియు పట్టుకోవడానికి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి భద్రత, చికిత్సకు ప్రత్యేక బృందాలు వ్యవస్థ ఏర్పాటు చేశాయి. ఈ ఘటన దేశంలో రైలు ప్రయాణంలో మహిళల భద్రతపై సంచలన కలిగించింది. అధికారులు, ప్రయాణికులు ఇలాంటి సంఘటనలపై జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రైల్వే భద్రతా యంత్రాంగాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

మంగళగిరి అభివృద్ధిపై

# నారా లోకేశ్ దృష్టి



- గూగుల్‌తో పాటు డీలర్‌షిప్‌లు కూడా ప్రధానమే
- మంగళగిరిని దేశంలో నెంబర్ వన్‌గా.. లక్ష్యంతో ప్రభుత్వం
- డీలర్‌షిప్‌లూ అభివృద్ధిలో భాగమేనన్న నారా లోకేశ్
- ఉపాధి, మౌలిక సదుపాయాలే నిజమైన ప్రగతినన్న మంత్రి

మన గళం, అమరావతి : మంగళగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చాటించే కేంద్రంగా మార్చాలని కూటమి ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన అనంతరం మాట్లాడిన ఆయన, మంగళగిరి అమరావతికి ముఖద్వారమని, ఇక్కడ సుసంపన్నమైన ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో బుల్డోజర్‌లు భయానికి ప్రతీకగా మారాయనే వ్యాఖ్య చేస్తూ, ఇప్పుడు అదే యంత్రాలు అభివృద్ధి పనుల సంకేతంగా వినియోగిస్తున్నామని లోకేశ్ అన్నారు. అమరావతి రహదారులు, మౌలిక సదుపాయాలు, హౌసింగ్ పట్టాలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజి తదితర పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని వివరించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. గూగుల్ వంటి భారీ సంస్థలు రావడం ఎంత ముఖ్యమో, అలాంటి సంస్థలకు అవసరమైన ఎకోసిస్టమ్ సృష్టించే డీలర్‌షిప్‌లు కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టంచేశారు. ఒక ఎక్స్‌కవేటర్, ఒక సర్వీస్ సెంటర్ కూడా అభివృద్ధి వ్యవస్థలో కీలక భాగమని, ప్రతి ఉపాధి అవకాశాన్ని ప్రభుత్వం ప్రాముఖ్యతగా చూస్తుందని తెలిపారు. “గూగుల్ ఎంత ముఖ్యమో, ఈ డీలర్ షిప్ కూడా అంతే ముఖ్యం” అన్న లోకేశ్ వ్యాఖ్య స్థానిక అభివృద్ధి పట్ల తన కట్టుబాటు స్పష్టంచేసింది. ఈ సందర్భంగా లోకేశ్ 2019 ఎన్నికల జ్ఞాపకాలను ప్రస్తావించారు. అప్పుడు ప్రజల సమస్యలను సరిగా అర్థం చేసుకోలేకపోయానని, కానీ ఓటమి తర్వాత మంగళగిరిలోనే ఉంటూ ప్రజలతో మమేకమై నిజమైన అభిమానాన్ని గెలుచుకున్నానని చెప్పారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే 91 వేల ఓట్ల భారీ మెజార్టీగా మారిందని వ్యాఖ్యానించారు. ఈ సారి ఆ నమ్మకాన్ని నిలబెట్టాలని, అభివృద్ధి పనులు ఆగకుండా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రభుత్వంలోని ప్రతి శాఖ మంగళగిరి అభివృద్ధి విషయంలో ఏకకంఠంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు పారిశ్రామిక అవకాశాలు, ఉపాధి అవకాశాలను కూడా సమానంగా విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. మంగళగిరి కేవలం రాజకీయ నియోజకవర్గం కాకుండా, అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న శక్తివంతమైన కేంద్రంగా మారుతుందని అన్నారు. లక్ష్మీ గ్రూప్ వంటి సంస్థలు స్థానికులకు ఉపాధి కల్పించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలకు తోడ్పడుతున్నాయని లోకేశ్ ప్రశంసించారు. ఇలాంటి సంస్థలు పెరుగడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. “ఒక డీలర్ షిప్ వల్ల పది కుటుంబాలు బతుకుతాయి. అదే అభివృద్ధి యొక్క నిజమైన అర్థం” అని లోకేశ్ చెప్పిన మాటలు సభలో చప్పట్లు రాబట్టాయి.

# లోకేశ్‌ను లక్ష్యంగా చేసుకున్న మార్గాని భరత్

## - తారాస్థాయికి డేటా సెంటర్ వివాదం




మన గళం, అమరావతి : రాష్ట్ర రాజకీయల్లో మళ్లీ శబ్దం పెరిగి ంది. నకిలీ మద్యం వ్యవహారంపై ఇప్పటికే వేడి చర్చలు జరుగుతున్న వేళ, వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ మాటలు కొత్త వివాదానికి దారితీశాయి. ఈ కేసులో విచారణపై నమ్మకం లేదని, సీబీఐ దర్యాప్తు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒత్తిడితో నిజాలను మార్చించే ప్రయత్నం చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. జనార్ధన్ కస్టడీ తర్వాత స్టేట్‌మెంట్ మారడం అనుమానం కలిగిస్తోందని భరత్ వ్యాఖ్యానించారు. మూడు నెలలుగా ఈ దందా సాఫీగా నడుస్తోందని, అనకాపల్లి నుంచి పాలకొల్లు వరకు పలు ప్రాంతాల్లో నకిలీ మద్యం బయటపడిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగకపోతే బాధ్యులు బయటపడరని హెచ్చరించారు. ఈ సందర్భంగా నారా లోకేశ్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నారు భరత్. “డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్‌కు తెలుసా?” అంటూ ప్రశ్నించారు. ఈ అంశంపై మాజీ ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. లోకేశ్ చేసిన తన వ్యాఖ్యలు ప్రజల్ని నవ్వించేలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై చంద్రబాబు, లోకేశ్ డబ్బా కొట్టుకోవడం అసత్య ప్రచారం అని భరత్ అన్నారు. అసలు నగరానికి పునాది వైఎస్ రాజశేఖర్ రెడ్డి వేయగా, తాను చెప్పిన మౌలిక వసతులే తరువాతి ప్రణాళికలకు దారి తీశాయని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలోనే పోర్టులు, హార్బర్లు, పారిశ్రామిక మండలాల పురోగతి ఎక్కువయ్యిందని వివరించారు. జిందాల్ సంస్థను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టడం పెద్ద నష్టమని చెప్పారు. అదే సంస్థ ఇప్పుడు మహారాష్ట్రలో భారీగా పెట్టుబడులు పెడుతోందని, ఇది ప్రభుత్వ విధానాల్లో లోపాన్ని స్పష్టం చేస్తోందని అన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి జరిగిందని, అయితే ప్రచారం చేయడంలో మాత్రం పార్టీ బలహీనపడిందని ఆయన అంగీకరించారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న సుమన్ టీవీ,మన గళం తెలుగు దినపత్రిక కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంతట్ కార్పోరేషన్ డైరెక్టర్,సుమన్ టీవీ కర్నూలు,నంద్యాల,మహబూబ్ నగర్ జిల్లాల ఫ్రాంచైసీ పార్ట్ నర్,భాజపా నేత నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి, అంజలి ఘటించారు. దేశ ప్రగతికి ప్రధానిగా అబ్దుల్ కలాం ఎనలేని క్రుషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు లోకేష్, కోటి యాదవ్, మంజునాథ్, మనోహరి, వెల్చుల గోపాల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు టూరిజం రంగానికి ఊతం

- సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణు గోపాల్




మనగళం, కర్నూలు: జీఎస్టీ తగ్గింపు టూరిజం రంగానికి మంచి ఊతం అని సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణు గోపాల్ తెలిపారు. సెట్కూరు, మైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం లాడ్జి లు, రెస్టారెంట్ లు, ట్రావెల్స్ లలో ' సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్' పై అధికారులు ప్రచారం నిర్వహించారు. హరిత హోటల్, అతిథి లాడ్జి, పిస్తా హౌస్ లలో జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జీఎస్టీ స్లాబు ల సవరణ వల్ల జిల్లా టూరిజమ్ రంగంలో బడ్జెట్ హోటళ్లలో 12% నుండి 5%, ప్రీమియం హోటళ్లలో రూమ్ లలో 18% నుంచి 12% వరకు తగ్గింపు చేయడం జరిగినదని, దీంతో టూరిజం కు ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పర్యాటక ప్రాంతాలకు, తీర్థ యాత్రలకు వెళ్లేవారికి, వినోద, సాంస్కృతిక ప్రదేశాల సందర్శకులకు, వ్యాపార పరంగా వివిధ ప్రాంతాలకు సందర్శించే వారికీ చాలా డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. మైన్స్ అండ్ జియాలాజీ డిప్యూటీ డైరెక్టర్ రవి చంద్ర మాట్లాడుతూ జీఎస్టీ -02 సంస్కరణల లో హోటళ్లు, రెస్టారెంట్లు, ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లకు ఆదరణ పెరిగిందని, హోటళ్లు, లాడ్జిల యజమానులు ఈ తగ్గింపును బిల్లులో వినియోగదారులకు చూపించాలని తద్వారా వినియోగదారులలో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. టూరిజం ప్యాకేజీలు కూడా తగ్గాయని తద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న పుణ్య క్షేత్రాల సందర్శన కూడా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో టూరిజం మేనేజర్ వినోద్, సెట్కూరు సిబ్బంది శ్యామ్ కుమార్, కళా నిధీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన పర్యటనపై హోమ్ మంత్రితో చర్చించిన ఎంపీ



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై హోమ్ మంత్రి వంగలపూడి అనితతో బుధవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చర్చించారు. కర్నూలు నగరంలోని మౌర్యన్ హోటల్ లో మంత్రితో సమావేశమైన ఎంపీ, ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను వివరించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ సభ ప్రాంగణాన్నిపరిశీలించిన వీరపాండియన్

మనగళం, కర్నూలు సిటీ : ప్రదాని నరేంద్రమోడీ ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని బుధవారం పీఎం ప్రొగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్ పరిశీలించారు. రాగమయూరిలోని సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హెల్త్‌కేర్ ఆసుపత్రి, సదుపాయాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.రఘునందన్, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎం ఓ డా.వెంకటరమణ, టీడీపీ డాక్టర్స్ వింగ్ కమిటీ సభ్యులు డా.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు



మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనుకోవడం కూటమి సర్కార్ కు తగదని, ప్రజా వ్యతిరేకత తగదని కర్నూలు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలను వ్యతిరేకిస్తూ బుధవారం వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి వారు ఒకటవ వార్డు కండేరిలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదన్నారు. ప్రజా వైద్యాన్ని బలహీనపరచడం, ప్రైవేట్ కాపిటలిస్టుల చేతుల్లోకి నెట్టడం చంద్రబాబు లక్ష్యమని, ప్రతిఒక్కరూ ఈ చర్యలను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు కార్పొరేటర్ పి షాషావలి, కార్పొరేటర్లు, వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా ఇవ్వాలి

మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ గురువారం నిర్వహిస్తున్న బహిరంగ సభలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు విషయం అటుంచి రాష్ట్రానికి ఏమి చేస్తున్నారనే విషయాన్ని కూటమి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం పొగడ్తలు కాకుండా పీఎం నరేంద్రమోడీ గతంలో ఇచ్చిన హామీలు గుర్తు చేసి అమలు చేసేందుకు కూటమి పెద్దలు పాటుపడాలన్నారు. సమావేశంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.


## వామపక్షాల నిరసన ర్యాలీ



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో బుధవారం వామపక్షాల నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ నిరసన ర్యాలీ సాగింది. ప్రధానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు , సీపీఐ(ఎం ఎల్)లిబరేషన్ రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎస్ యూసీఐ రాష్ట్ర నేతలు ప్రసంగించారు. కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న, ఐ.ఎఫ్.టి.యూ జిల్లా నాయకులు ఎస్.బాలరాజు, చెన్నకేశవులు, పీడీఎస్ యూ జిల్లా నాయకులు కె.సోమశేఖర్, మద్రిస్వామి, రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సుగాలి ప్రీతీభాయ్ కేసులో న్యాయం చేయాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : మృతి చెంతిన సుగాలి ప్రీతీభాయ్ కేసులో న్యాయం చేయాలని మృతురాలి తల్లిదండ్రులు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తమ కూతురు చనిపోయి 8 సంవత్సరాలు అయినా ముద్దాయిలకు కేసులో ఎలాంటి శిక్ష పడలేదని ప్రీతీభాయ్ తల్లి పార్వతీ బాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా పీఎంను కలిసే అవకాశం ఇవ్వాలని ప్రీతిభాయ్ తల్లిదండ్రులు కోరారు. ప్రధాని అపాయింట్మెంట్ రానందున వారు నిరసన తెలిపారు. ప్రతి పక్షంలో ఉన్న సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమకు అండగా ఉండి అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచారన్నారు. నిరసన దీక్షకు కేవీపీఎస్ నాయకులు మద్దతును తెలియజేశారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి నిర్మల, కెవిపిఎస్ మహిళా నాయకులు డి విజయ మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నగర అధ్యక్ష కార్యదర్శులు యేసురాజు, భాస్కర్, నాయకులు పెద్దబాబు, రోశయ్య, బాబురావు, సురేష్, మధనగోపాల్, జమ్మన్న, ప్రదీప్, పెద్దమధు, రామకృష్ణ, బైరాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగరూరు వారింట నేతల సందడి





–అల్పాహార విందుకు హాజరైన రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్,మాజీ ఎమ్మెల్సీ కె.ఇ.ప్రభాకర్









(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర ఇంట బుధవారం సందడి వాతావరణం నెలకొంది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న వారి నివాసానికి రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్,మాజీ ఎమ్మెల్సీ కె.ఇ.ప్రభాకర్,జిల్లా భాజపా అధ్యక్షుడు అక్కమ్మతోట రామక్రిష్ణ,తదితరులు విచ్చేశారు. నగరూరు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారింటికి అల్పాహార విందుకు వారు హాజరయ్యారు. విందుకు హాజరైన నేతలకు నగరూరు వారింట అపూర్వ స్వాగతం లభించింది. డ్రమ్స్ తో నేతలను ఆహ్వానిస్తూ శాలువాలు కప్పి,నగరూరు కుటుంబ సభ్యులు అత్మీయ ఆహ్వానమందించారు. అనంతరం నేతలు వారింట అల్పాహారాన్ని ఆరగించారు. ఆపై,అదే కాలనీలో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లోని సుమన్ టీవీ,మన గళం తెలుగు దినపత్రిక కార్యాలయాన్ని నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర వారికి శాలువాలు కప్పి, మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి,డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర సతీమణి హిమబింధు, నేతలు రామచంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, మురళీ నాయుడు, లోకేశ్వరయ్య, కోటి యాదవ్, వేల్పుల గోపాల్, మంజునాథ్, శ్రీరాములు యాదవ్, విజయ్, గీతామాధురి, డాక్టర్ వినూష రెడ్డి, జయశ్రీ యాదవ్, కె.మనోహరి, జె.ఇందిరమ్మ, రాఘవేంద్ర, పి.లత, ఇందిర, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.











గురువారం
16 - 10 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

టెక్నాలజీ యుగం.. వెన్నెముక వంగుతున్న భవిష్యత్తు

మన జీవితాల్లో టెక్నాలజీ ప్రవేశించిన వేగం ఎంత అయితే ఆశ్చర్యకరమో, దాని ప్రభావం మన శరీరాలపై పడుతున్న నిశ్శబ్ద భారం అంతే ఆందోళన కలిగిస్తోంది. కంప్యూటర్ ముందు గంటల తరబడి కూర్చోవడం, మొబైల్ ఫోన్‌ను నిరంతరం వంచుకుని చూడడం, టాబ్లెట్‌పై పని చేయడం మన రోజువారీ జీవనశైలిలో భాగమైపోయాయి. ఈ అలవాట్లు నెమ్మదిగా వెన్నెముకను దెబ్బతీస్తున్నాయని గమనించే వారు తక్కువ. ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా ఈ సమస్యను గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. పాత కాలంలో మనుషుల జీవితం కదలికలతో నిండివుండేది. పొలాల్లో పని, నడకలు, శారీరక కృషి ఎక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు పని ఎక్కువగా కుర్చీలోనే కుదించుకుంది. ఈ కూర్చునే విధానం కూడా సరైన భంగిమలో ఉండకపోవడం వల్ల వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతోంది. ఒక మనిషి సహజంగా నిలబడిన స్థితిలో వెన్నెముకకు పడే బరువు కంటే మొబైల్ చూస్తూ తల వంచినప్పుడు పడే బరువు అనేక రెట్లు అధికమని వైద్యుల హెచ్చరిక. ఈ ఒత్తిడి నొప్పి రూపంలో మొదలై, క్రమంగా నాడులపై ప్రభావం చూపి, జీవితాన్ని బాధాకరంగా మార్చగలదు.

పిల్లల్లో ఈ సమస్య మరింత వేగంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ తరగతులు, వీడియో గేమ్స్, సామాజిక మాధ్యమాలతో పిల్లలు గంటల తరబడి ఒకే స్థానంలో వంగి కూర్చుంటున్నారు. చిన్న వయస్సులోనే భుజ నొప్పులు, మెడ బిగుసుకుపోవడం, వెన్ను బరువుగా అనిపించడం లాంటి సమస్యలు కనిపించడం ఆందోళన కలిగించే విషయం. పాఠశాలల్లో శరీర భంగిమపై అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ఇంటి వాతావరణంలో ఆ జాగ్రత్త కొనసాగడం లేదు. పుస్తక సంచుల బరువు తగ్గించేందుకు జరిగిన పోరాటం తరువాత ఇప్పుడు గాడ్జెట్ల బరువు కనిపించని విధంగా వెన్నెముకను వంచిస్తోంది.

ఉద్యోగుల జీవితం కూడా పెద్దగా భిన్నంగా లేదు. లక్ష్యాలు, డెడ్‌లైన్లు, ఆఫీస్ ఒత్తిడులు మధ్యలో శరీర భంగిమపై ఆలోచించేందుకు సమయం కూడా చాలామందికి ఉండదు. ఒక పోజిషన్‌లో గంటల పాటు కుదురుగా కూర్చోవడం వలన వెన్నెముక సహజ వంపు మారిపోతుంది. తాత్కాలిక నొప్పిని గమనించకుండా వదిలేస్తే అది దీర్ఘకాలిక సమస్యగా మారి జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది. నడవడం, కొంచెం కదలడం, మధ్య మధ్యలో లేచి చాచుకోవడం వంటి చిన్న చర్యలు పట్టించుకోకపోవడం వలన పెద్ద నష్టం సంభవిస్తోంది. వెన్నెముక ఆరోగ్యం కేవలం వైద్య సమస్య కాదు, అది జీవనశైలిలోని అసమతుల్యతకు సూచిక. మొబైల్, ల్యాప్‌టాప్ వాడకుండా ఉండడం సాధ్యం కాకపోయినా వాటిని ఉపయోగించే విధానంలో మార్పులు చేసుకోవచ్చు. తల నిటారుగా ఉండేలా స్క్రీన్‌ను కంటి స్థాయికి తేవడం, వెన్నుకు ఆశ్రయం కలిగేలా కుర్చీ ఎంచుకోవడం, ప్రతి గంటకు కనీసం ఐదు నిమిషాలు నడవడం వంటి చర్యలు సహజమైన పరిష్కారాలుగా మారవచ్చు. యోగా, ప్రాణాయామం, సాదాసీదా స్ట్రెచింగ్ వ్యాయామాలు వెన్నెముకను చురుకుగా ఉంచగల సాధనాలు.

మన శరీరానికి ఉన్న పట్టుదల మనసుకు లేకపోతే శరీరం పడే భారాన్ని భవిష్యత్తులో భరించవలసిందే. వెన్నెముక మన శరీరానికి ధృఢతనిచ్చే స్తంభం. ఆ స్తంభం వంగిపోతే మన ఘనత కూడా వంగిపోవాల్సిందే. కాబట్టి టెక్నాలజీని తప్పుబట్టకుండా దాన్ని సరిగా వినియోగించడం నేర్చుకోవాలి. స్క్రీన్‌ల ముందు గడుపుతున్న సమయాన్ని తెలివిగా విభజించాలి. శరీరానికి అది శరీరమని గుర్తు చేసే విధంగా ప్రతిరోజు కొద్దిపాటి కదలికకు అలవాటు పడాలి. వెన్నెముక ఆరోగ్యం కాపాడుకోవడం అంటే కేవలం నొప్పి నివారణ కాదు, అది స్వేచ్ఛగా కదలాడే జీవితం కోసం తీసుకునే ముందస్తు జాగ్రత్త. టెక్నాలజీ యుగంలో మన భవిష్యత్తు వంగిపోయిన వెన్నెముకలతో కాకుండా, నిటారుగా నిలిచే ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతి మనిషి ఇప్పుడే ఆలోచించడం ప్రారంభించాలి.

వెన్నెముక బాధ ఒకసారి మొదలైతే అది క్రమంగా మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేయగలదు. నొప్పి కారణంగా పనిపై దృష్టి కేంద్రీకరించలేకపోవడం, చిరాకు, అలసట, చిరు బాధలతో రోజువారీ జీవితం భారంగా అనిపించడం సహజం. ఈ స్థితి కొనసాగితే ఉత్సాహం తగ్గి జీవితం నిస్సారంగా అనిపించే స్థాయికి చేరుతుంది. తక్షణ ఉపశమనం కోసం నొప్పి నివారణ మాత్రలు తీసుకోవడం తాత్కాలిక ఉపాయం మాత్రమే. కానీ అసలు సమస్యను తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. కుటుంబాల్లో పిల్లలు, పెద్దలు అందరూ గాడ్జెట్లలో మునిగిపోయే ఈ కాలంలో, ఒకరితో ఒకరు మాట్లాడటం కంటే స్క్రీన్‌కు ఆసరా పెట్టుకోవడం ఎక్కువైంది. ఈ నిశ్శబ్ద జీవనశైలి శరీరం మాత్రమే కాదు, మనసును కూడా బిగుసుకు పోయేలా చేస్తోంది. శరీరాన్ని చలనం లో ఉంచడం అంటే కేవలం ఆరోగ్య షయం కాదు, అది సంబంధాలను కదలికలో ఉంచే మార్గం కూడా. కుటుంబంగా నడకకు వెళ్లడం, ఇంట్లోనే కలిసి కొన్ని సులభమైన స్ట్రెచింగ్‌లు చేయడం వెన్నెముక ఆరోగ్యాన్ని కాపాడటమే కాక, జీవనశైలిలో సాన్నిహిత్యం పెంచుతుంది.

వెన్నెముక ఆరోగ్యం గురించి మాట్లాడేటప్పుడు ఉద్యోగ ప్రదేశాల్లో ఉండే బాధ్యతను కూడా మర్చిపోకూడదు. ఆఫీసుల్లో శరీరానికి అనుకూలమైన కుర్చీలు అమర్చడం, ఉద్యోగులను మధ్య మధ్యలో కదలిక చేయాలని ప్రోత్సహించడం, చిన్న విరామాలకు అవకాశం ఇవ్వడం వంటి చర్యలను అనుసరించడం సంస్థల బాధ్యతగా మారాలి. ఉద్యోగి ఆరోగ్యం కాపాడితేనే అతను సంస్థకు నిరంతరం శక్తివంతంగా పనిచేయగలడు అనే అవగాహన పెరగాలి.

ఇది మొత్తంగా చూసినప్పుడు టెక్నాలజీ మన జీవితాన్ని సులభతరం చేసినా, దాన్ని ఎలా వినియోగిస్తామన్నది మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. వెన్నెముక మన శరీరానికి ఇచ్చిన బలమైన బహుమతి. దానిని నిర్లక్ష్యం చేస్తే ఆ బలం బలహీనతగా మారుతుంది. ఈ దినం ఒక గుర్తింపుగా కాకుండా ఒక సంకల్పంగా మారాలి. ప్రతిరోజూ కొద్దిపాటి కదలిక, సరిగా కూర్చునే అలవాటు, శరీరాన్ని వినే మనసు ఇవే ఆరోగ్యకరమైన వెన్నెముకకు బలమైన ఆధారం.

– విశ్లేషణ : మునిగాల రాజు పాత్రికేయులు, డిజైనర్ టెక్ గురు.
8897975262

## గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కి అభినందనలు

ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి. (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్)



మన గళండోన్ గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కు గూగుల్ తో ఒప్పందం కుదుర్చుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయానికి నాంది పలికారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గూగుల్ సంస్థ పెట్టుబడులు తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన నారా లోకేష్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వీట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు అభినందనలు తెలిపారు.గూగుల్ రావడం ఏపీ భవిష్యత్తు అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారుతుందని. అభివృద్ధి కేంద్రీకరణ మాటలకే పరిమితం కాకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు.

## మూడు నెలలుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న పట్టించుకోని అధికారులకు వ్యతిరేకంగా ఖాళీ బిందెలతో ఆందోళన:- సిపిఎం పార్టీ




మనగళంప్యాపిలిలిమండల పరిధిలోని జలదుర్గం మేజర్ గ్రామపంచాయతీ లోని కొత్త కొట్టాల ఏరియాలో ఉన్న పేద ప్రజలు మూడు నెలలుగా తాగునీరు సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ వ్యవహరించడంతో కాలనీలోని మహిళలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు చేతపట్టి మా కాలనీలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించండి మహా ప్రభో అంటూ నినాదాలు చేస్తూ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కదిలే ప్రసక్తి లేదని గంటకు పైగా సచివాలయం ముందు కేటాయించి ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ నాయకులు చిన్న రహిమాన్,నక్కి శ్రీకాంత్,జలదుర్గం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ జలదుర్గం గ్రామంలో కొత్త కొట్టాలు ఏరియాలో మూడు నెలలుగా త్రాగునీటి సరఫరా లేక కాలనీలో నివసిస్తున్న 100 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వారి తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాలనీలోని పేద ప్రజలు అనేక దఫాలుగా తాగునీటి సమస్య ను పరిష్కరించాలని అనేక సందర్భాలు విన్నవించిన వారి సమస్యను పెడచెవిన పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు ఈనాటి కాలంలో కూడా తాగునీటి సమస్య ఎదుర్కొంటున్న పరిస్థితి ఈ నియోజకవర్గంలో ఉన్నది అంటే పాలక ప్రభుత్వాలు ప్రజలకు ఏ విధమైనటువంటి సేవలు అందిస్తున్నారు అర్థం చేసుకోవచ్చని వారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించేంతవరకు ఇక్కడి నుంచి వెళ్లే ప్రసక్తే లేదని అధికారులను లోపల ఉంచి ఎవరు బయటకు వెళ్లకుండా కాలనీలోని మహిళలు సిపిఎం నాయకులు బిస్మించి కూర్చోవడంతో స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించి కొత్త కొట్టాల ఏరియాలోని ప్రజలకు త్రాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన ను విరమించడం జరిగింది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చొరవ తీసుకుని త్రాగునీటి సమస్యను ఇచ్చిన హామీ ప్రకారం పరిష్కరించాలని లేనియెడల మరోసారి ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వడ్డే శీను,కృష్ణ, సువర్ణ,లక్ష్మీదేవి,మహేశ్వరమ్మ, రాజేశ్వరి లతోపాటు కాలనీలోని మహిళలు ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు భారీగా తరలిరండి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి దశరథ రామ్ రెడ్డి



మన గళండోన్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రేపు ఉదయం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామినిదర్శించుకొని మధ్యాహ్నం కర్నూల్ లో ని నన్నూర్ దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి దశరథ రామ్ రెడ్డి మాట్లాడుతూ డోన్ మండలం ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని కోరుకుంటున్నాను.

## మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి,, వామపక్ష పార్టీల డిమాండ్,,




మన గళం గూడూరు: రాష్ట్రానికి జిల్లాకు నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని, మోడీ రాష్ట్రానికి ఇచ్చిన విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి..


ఈనెల 16న కర్నూల్ జిల్లాకు వస్తున్న నరేంద్ర మోడీ పర్యటనకు నిరసనగా గూడూరులో వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్లో "" గో బ్యాక్ నరేంద్ర మోడీ"""" కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి సిపిఐ నాయకులు బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు కృష్ణ, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్, కాంగ్రెస్ నాయకులు బండి రాజులు మాట్లాడుతూ.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈనెల 16న కర్నూలుకు వస్తున్నారని, జిల్లా అభివృద్ధికి ఇటువంటి నిధులు కేటాయించకుండా జిల్లా పర్యటనకు ఏం ముఖంతో వస్తున్నాడని, జీఎస్టీ ని తగ్గించాము సంబరాలు చేసుకోండని నరేంద్ర మోడీ సభ నిర్వహిస్తున్నారు, కేంద్రంలో నరేంద్ర మోడీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక ఒకే దేశం ఒకే పన్ను అని చెప్పి 2017 జులై 1 నుండి ఐదు శాతం నుండి 28 శాతం వరకు జీఎస్టీ విధించాలని, 11 సంవత్సరాల కాలంలో జీఎస్టీ రూపంలో 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుండి దోచుకున్నారని, ఈరోజు కేవలం 40 వేల కోట్ల రూపాయలు తగ్గించి గొప్ప ఘనకార్యం చేశానని నరేంద్ర మోడీ చెబుతున్నాడని, ఒకవైపు ట్రంప్ సుంకాలు విధిస్తున్నప్పుడు గానీ, హెచ్ వన్ బి వీసా ఫీజులు పెంపు ప్రకటించినప్పుడు గాని నరేంద్ర మోడీ ట్రంప్ కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని, దానివల్ల దేశంలోని యువత, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ రంగం తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నాడని, రాష్ట్ర విభజన సందర్భంగా మన రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర లకు అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి పూనుకోకపోగా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మొండిగా అమలు చేస్తున్నాడని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించకుండా నరేంద్ర మోడీ మాటల గారిడీలు చేస్తూ మళ్ళీ జీఎస్టీ తగ్గింది సంబరాలు చేసుకోండి అని ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి వస్తున్నాడని, ఇలాంటి పర్యటనల వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు జరిగే మేలు ఏమీ లేదని, అందుకోసమే మన ప్రాంతానికి ఏమాత్రం ప్రయోజనం లేని ప్రధాని ప్రధాని పర్యటనను ప్రజలందరూ వ్యతిరేకించాలని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ విభజన చట్టంలోని హామీలను అమలు చేసి, కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో వామపక్ష పార్టీల ద్వారా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు,,, కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, ఆటో హమాలీ కార్మికులు రాముడు, మత్తయ్య, ఓబులేసు, బాలు, ఏసు, విశ్వనాథ్, సోమన్న, నరసింహ, మంగళ సుధాకర్, మద్దిలేటి, మధు, దేవదానం, తదితర కార్మికులు పాల్గొన్నారు,




## ప్రసిద్ధి దేవాలయాల్లో శ్రీశైలం ఒకటి: శివాజీ స్ఫూర్తి కేంద్రం ఛైర్మన్ టీజీ వెంకటేష్







మనగలం :శ్రీశైలం ప్రసిద్ధి దేవాలయాల్లో శ్రీశైలం ఒకటని మాజీ ఎంపీ, శివాజీ స్ఫూర్తి కేంద్రం ఛైర్మన్ టీజీ వెంకటేశ్ అన్నారు. దేవస్థానం ఛైర్మన్ రమేశ్ నాయుడు, హిందూ సంఘాల నాయకులతో కలిసి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని టీజీ సందర్శించారు. మల్లికార్జున అన్నసత్ర సంఘంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రధాని ఇక్కడికి రావడం అదృష్టమన్నారు. ఛైర్మన్ శ్యాంసుందర్, ప్రధాన కార్య దర్శి శ్రీరాములు, డైరెక్టర్లు రామకృష్ణ, సురేశ్, శ్రీధర్ ఉన్నారు

## రాష్ట్ర విభజన హామీలు ఏమయ్యాయి ?

- జీఎస్టీ ఇప్పుడు ఎందుకు తగ్గించినట్లు ?
- ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహ యాదవ్

మనగళం, కర్నూలు సిటీ : ఎనిమిదేళ్లు ప్రజలపై జీఎస్టీ భారం మోపి... నేడు తగ్గించామంటూ సభ నిర్వహించడం ఎంతవరకు న్యాయమని ఏఐసీసీ సభ్యుడు, కాంగ్రెస్ నందాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్ ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జీఎస్టీని వ్యతిరేకిస్తే సమర్థించుకున్న నేతలు... ఎప్పుడు ఎందుకు తగ్గించారో చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన హామీలు ఏమయ్యాయని, ఆ విషయాన్నికూటమి పెద్దలు మరిచిపోయారా అని నిలదీశారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ అన్నారు... నేటికీ ఆ ఊసే లేదని ఎద్దేవా చేశారు. రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చినటువంటి బీజేపీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానటువంటి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినప్పటికీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విభజన హామీల అమలుకు ప్రయత్నించాలని కోరారు. ప్రధాని మోడీ కర్నూలు పర్యటన సందర్భంగానైనా విభజన హామీల అమలు, రాయలసీమకు ప్యాకేజీని ప్రకటించేలా చూడాలని కూటమి పెద్దలకు సూచించారు. రాయలసీమ ప్రజలు దీనిపై స్పందించి ప్రధానమంత్రిని డిమాండ్ చేయలని కోరారు. కూటిమి పార్టీలతోపాటు వైసీపీ మోడీకి



పూర్తి మద్దతు గా ఉన్నప్పటికీ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీలను అమలు చేయాలని, నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గార్లపాటి మద్దిలేటి స్వామి, బాలస్వామి, పఠాన్ హబీబ్ ఖాన్, రజాక్ వలి, సంజీవ్ కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం వినతి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రాభివృద్ధికి కూటమి సర్కార్ వివిధ సంస్థలను, పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేయడం అభినందనీయమని, అదేవిధంగా వ్యవసాయం రంగానికి ఇంకా ప్రాముఖ్యతనివ్వాలని జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని సంతోషం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే రైతుల కష్టాలను కూడా గుర్తించాలని విన్నవించారు. సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు ఎంతో అవసరమన్నారు. ప్రతియేటా వర్షపు నీటిని సముద్ర పాలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృథా అవుతున్న నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా నీటి నిల్వ పథకాలను రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రముఖ దేవస్థానాల నుండి నిధులు తీసుకొని ముందుగా రాయలసీమ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని విన్నవించారు. ఆ ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత ఇతర ప్రాంతాలపై దృష్టి సారించాలని కోరారు. ఈనాటికి రాయలసీమలో వలసలు కొనసాగుతున్నాయని, కొన్ని గ్రామాల్లో కనీసం మంచినీరు కూడా దొరకని దుస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు నెలకొల్పడంతోపాటు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు.

## పేదరికంలో కష్టాలు అనుభవిస్తూ కష్టపడి చదివి డీఎస్సీలో టీచర్ గా ఎంపికైన మాచర్ల చంద్రికకు ఘన సన్మానం

మన గళం గూడూరు: రాష్ట్రానికి జిల్లాకు నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని, మోడీ రాష్ట్రానికి ఇచ్చిన విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి..

ఈనెల 16న కర్నూల్ జిల్లాకు వస్తున్న నరేంద్ర మోడీ పర్యటనకు నిరసనగా గూడూరులో వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్లో "" గో బ్యాక్ నరేంద్ర మోడీ"'' కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి సిపిఐ నాయకులు బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు కృష్ణ, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్, కాంగ్రెస్ నాయకులు బండి రాజులు మాట్లాడుతూ.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈనెల 16న కర్నూలుకు వస్తున్నారని, జిల్లా అభివృద్ధికి ఇటువంటి నిధులు కేటాయించకుండా జిల్లా పర్యటనకు ఏం ముఖంతో వస్తున్నాడని, జీఎస్టీ ని తగ్గించాము సంబరాలు చేసుకోండని నరేంద్ర మోడీ సభ నిర్వహిస్తున్నారు, కేంద్రంలో నరేంద్ర మోడీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక ఒకే దేశం ఒకే పన్ను అని చెప్పి 2017 జులై 1 నుండి ఐదు శాతం నుండి 28 శాతం వరకు జీఎస్టీ విధించాలని, 11 సంవత్సరాల కాలంలో జీఎస్టీ రూపంలో 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుండి దోచుకున్నారని, ఈరోజు కేవలం 40 వేల కోట్ల రూపాయలు తగ్గించి గొప్ప ఘనకార్యం చేశానని నరేంద్ర మోడీ చెబుతున్నాడని, ఒకవైపు ట్రంప్ సుంకాలు విధిస్తున్నప్పుడు గానీ, హెచ్ వన్ బి వీసా ఫీజులు పెంపు ప్రకటించినప్పుడు గాని నరేంద్ర మోడీ ట్రంప్ కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని, దానివల్ల దేశంలోని యువత, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ రంగం తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నాడని, రాష్ట్ర విభజన సందర్భంగా మన రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర లకు అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి పూనుకోకపోగా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మొండిగా అమలు చేస్తున్నాడని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించకుండా



నరేంద్ర మోడీ మాటల గారిడీలు చేస్తూ మళ్ళీ జీఎస్టీ తగ్గింది సంబరాలు చేసుకోండి అని ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి వస్తున్నాడని, ఇలాంటి పర్యటనల వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు జరిగే మేలు ఏమీ లేదని, అందుకోసమే మన ప్రాంతానికి ఏమాత్రం ప్రయోజనం లేని ప్రధాని ప్రధాని పర్యటనను ప్రజలందరూ వ్యతిరేకించాలని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ విభజన చట్టంలోని హామీలను అమలు చేసి, కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో వామపక్ష పార్టీల ద్వారా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు,,, కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, ఆటో హమాలీ కార్మికులు రాముడు, మత్తయ్య, ఓబులేసు, బాలు, ఏసు, విశ్వనాథ్, సోమన్న, నరసింహ, మంగళ సుధాకర్, మద్దిలేటి, మధు, దేవదానం, తదితర కార్మికులు పాల్గొన్నారు,


## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి



మనగళం, కర్నూలు సిటీ : కోడుమూరు అసెంబ్లీ గూడూరు అర్బన్ మండలం, రూరల్ బాలజీనగర్ బీజేపీ కార్యాలయంలో బుధవారం భారతరత్న, మాజీ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏపీజే అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీజే అబ్దుల్ కలామ్ త్యాగాలను ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు వేల్పులగోపాల్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగదీష్, నాగేంద్ర, కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న, గూడూరు అర్బన్ మండల అధ్యక్షుడు నవీన్ వేదవ్యాస్, ఈరన్న, రాజు, అదినారాయణ, వెంకటేష్, గాలేన్న, సుజాత, రాముడు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రపాడు చెందిన తెలుగు జయరాం మృతి వైఎస్ఆర్‌సీపీకి తీరని లోటు భౌతికకాయానికి నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

మన గళం కర్నూలు: కర్నూలు మండలంలోని ఈ .తాండ్రపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు తెలుగు గోసి జయరాం మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్‌సీపీ ఎస్ఈసీ సభ్యులు, మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కోడుమూరు ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. గుండెపోటుతో నిన్న రాత్రి జయరాం మరణించడంతో ఇవాళ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్, పార్టీ నాయకులు ఈ.తాండ్రపాడు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి జయరాం కృషి మరువలేనిదన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. వారి వెంట పార్టీ నాయకులు కోడుమూరు నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు బోయ వెంకటేష్, బెస్త ఈదన్న, ఉపసర్పంచ్ ఈధన్న, జయరాముడు,



సిమెంట్ షరీఫ్, ఖాదిరి, వెంకటేష్, బెస్త రాము, బెస్త కాసిం తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మనగళం, కర్నూలు సిటీ : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కర్నూలుకు వచ్చిన మంత్రిని గెస్ట్ హౌస్ లో నాయకురాళుల్ కలిశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్వతి తదితరులు మంత్రికి సమస్యలను వివరించారు.

## ముడుమలగుర్తి గ్రామంలో సబ్సిడీ సెనగ విత్తనాల పంపిణీ చేసిన స్థానిక టిడిపి నాయకులు




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని ముడుమలగుర్తి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు రైతులకు సబ్సిడీ సెనగ విత్తనాలు పంపిణీ చేశారు. కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ జరిగింది. గ్రామంలో ఉన్న టి.డి.పి నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది కొండయ్య, ప్రదీప్, టిడిపి నాయకులు బోయ మల్లేష్, బోయ మధు, కోట్ల రవికుమార్, గొల్ల గోపాల్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని బహిరంగ సభ మీడియా ఏర్పాట్లను పరిశీలించిన డైరెక్టర్

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో బహిరంగ సభకు సంబంధించి మీడియా ఏర్పాట్లను బుధవారం సాయంత్రం సమాచార శాఖ డైరెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ పరిశీలించారు. ముందుగా ఆయన మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన భోజన వసతి ప్రాంతాన్ని పరిశీలించారు. సమయానికి విలేకరులకు లంచ్ అందజేయాలని అధికారులకు సూచించారు. మౌలిక వసతులు కల్పనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మీడియా గ్యాలరీలో పాత్రికేయులు మినహా ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. మీడియా సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత్రికేయులు మీడియా గ్యాలరీకి చేరుకోవడానికి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వీఐపీ గ్యాలరీలను పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే దారిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా పీఏ సౌండ్ సిస్టం సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులు సర్దిపై చేయాలన్నారు. ప్రొడక్షన్ రూమ్ ఆడియో, వీడియో మిక్సింగ్ రూమును పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెయిన్ డయాస్ స్టేజి, బారికేట్స్ లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్లే చేసే జీఎస్టీ థీమ్ సాంగ్ తదితర పాటలను సంబంధిత టీం ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎల్సీడీ స్క్రీన్ ల వద్ద సౌండ్ స్పీకర్ల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా మానిటరింగ్ చేయాలన్నారు. గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం బస చేసే గ్రీన్ రూమ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోన్- 4 ఆర్ జె డి మహబూబ్ బాషా, సమాచార శాఖ డిడి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో బీ.చేర్లోపల్లె లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ...!





మన గళం పెద్దారవీడు.. రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ ప్రక్రియ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో సర్పంచులు, టిడిపి నాయకులు లబ్ధిదారులకు వీటిని అందించారు.నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని బి చెర్లోపల్లె సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం పెద్దారవీడు మండలం బి.చెర్లోపల్లె సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ జీ.భాగ్యలక్ష్మి, వీఆర్వో ఎస్. రవితేజ, వెల్ఫేర్ అసిస్టెంట్ అయ్యప్ప తో కలిసి సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి, బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి , గ్రామ టిడిపి అధ్యక్షుడు నంద్యాల గురుమూర్తి, టిడిపి గ్రామ బూత్ కన్వీనర్ గంటల గుర్రప్ప గౌడ్, డీలర్ కర్ర భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిలుగా హాజరై నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో పాదరర్శకత తీసుకు రానున్నారన్నారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు గ్రామ టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ మహాసభను విజయవంతం చేద్దాం

**– నంద్యాల టీడీపీ కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష**

మనగళం, నంద్యాల టౌన్ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో కర్నూలు నగర సమీపాన రాగమయూరిలో నిర్వహించే బహిరంగ మహాసభను విజయవంతం చేద్దామని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నంద్యాల టీడీపీ కార్యాలయానికి వచ్చిన మంత్రుల బృందానికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రులు ఎన్ ఎం డీ ఫరూక్ , మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , గొట్టిపాటి రవి ,పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు ,శాప్ చైర్మన్ రవినాయుడు ,నంద్యాల టీడీపీ పరిశీలకులు నరసింహ నాయుడు ,టీడీపీ ముఖ్య నేతలుతో ప్రధాని పర్యటనపై చర్చించారు. అనంతరం మండలాల వారీగా బస్సుల కేటాయింపు, ఫుడ్ సప్లై, ఇతర ఏర్పాట్లపై మంత్రుల బృందం సుదీర్ఘంగా చర్చించారు. అన్ని ప్రాంతాలనుంచి గురువారం ఉదయం 11 గంటలకల్లా బస్సులు కర్నూలు చేరుకోవాలని మంత్రులు సూచించారు. జనసేన, బీజేపీ, టీడీపీ నేతల సమన్వయంతో సభను విజయవంతం చేయాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. జీఎస్టీలో మార్పుతో దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భారం తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు జీఎస్టీ ని సులభతరం చేసిన ప్రధాని మోదీ పట్ల కృతజ్ఞతాభావంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపేందుకు కర్నూలులో సభ నిర్వహిస్తున్నామన్నారు. శ్రీశైలంలో దర్శనం చేసుకొని కర్నూలు సభకు ప్రధాని మోడీ హాజరవుతారని తెలియజేశారు. ప్రధాని సభకు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం: కోడుమూరు బేడ, బుడగజంగాలు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలో నేడు జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోడుమూరు బేడ, బుడగ జంగాలు కోరారు. కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు నేడు నరేంద్ర మోడీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ స్థాయిలోనే భారతదేశానికి ఒక గొప్ప గుర్తింపును తీసుకొచ్చారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు అలాగే సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభను విజయవంతం చేయాలని అందరికీ పిలుపునిచ్చారు ఇందులో భాగంగానే కోడుమూరు పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు బేడ బుడగ జంగాల సోదరులు మరియు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తరలి వెళ్లాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బుడగ జంగాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గూడురు మండలంలో సంతకాల సేకరణను ప్రారంభించిన వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్





మన గళం గూడూరు: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం గూడూరు మండలం పరిధిలోని కే నాగలాపురం, పెంచికల పాడు గ్రామాలలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు, మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజవర్గం సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. అనంతరం గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ హయాంలో మంజూరైన 17 మెడికల్ కళాశాలల్లో ఏడు నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు వైద్య కళాశాల అనువుగా ఉండేలా, సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి నిర్మాణాల ద్వారా మెరుగైన వైద్య సేవలందించేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. వీటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. మండలంలో సంతకాల సేకరణ ఉద్యమంలా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు మండల కన్వీనర్ రామాంజనేయులు, కోడుమూరు నియోజవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు మైల జ్యోతి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి మధుసూదన్, నాగలాపురం మాజీ సుంకులమ్మ దేవాలయ చైర్మన్ ఉమామహేశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ బజారీ, గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, సుందరం, సురేష్, అనిల్, బి భాస్కర్, శ్రీను, మౌలాలి, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో దూసుకెళ్తున్న.. బంగారం ధరలు



మన గళం హైదరాబాద్: బంగారం ధరలు రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరుగుతూ.. పసిడి ప్రియులకు బంగారం చుక్కలు చూపిస్తోంది. సామాన్య, మధ్య తరగతి కుటుంబం వారు బంగారం అనే మాట కూడా ఎత్తడానికి వీలు లేకుండా.. బంగారం ధరలు ఆకాశానంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా బుధవారం కూడా బంగారం ధరలు పెరిగాయి. వివరాల్లోకి వెళితే.. ఈరోజు 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.12,836 గా ఉంది, అదేవిధంగా 1 గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర రూ.11,766 గాను, 1 గ్రాము 18 క్యారెట్ల బంగారం ధర రూ.9,627గా ఉంది. అలాగే 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.1,28,360, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,17,660, 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 96,270గా ఉంది. పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో గోల్డ్‌కు భారీగా డిమాండ్ పెరుగుతోంది. రోజురోజుకు భారీగా పెరుగుతూ.. సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. బంగారంతో పాటు.. సిల్వర్ ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేనంతగా బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగారం ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ధరలు మారుతుంటాయి. పసిడి పరుగులకు అంతర్జాతీయంగా పలు పరిణామాలు కారణం అవుతాయి. అయితే ఈ ధరలు మరింత పెరిగే అవకాశముందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కాగా, నిన్న(మంగళవారం) ఒక్కరోజే.. సమారుగా మూడు వేలకు పైగా పెరిగిన విషయం తెలిసిందే.

# పారిశ్రామికంలోనూ యువ సత్తా



మన గళం ,న్యూఢిల్లీ: దేశ పారిశ్రామిక రంగంలోనూ యువత సత్తా చాటుతోంది. వినూత్న వ్యాపారాలతో తనదైన ముద్ర వేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబరు 1 నాటికి 155 మంది యువత వినూత్న వ్యాపారాలతో 44,300 కోట్ల డాలర్ల (సుమారు రూ.39 లక్షల కోట్లు) సంపద సృష్టించింది. ప్రస్తుత మన జీడీపీ లో ఇది దాదాపు 10 శాతానికి సమానం. నాలుగు పదుల వయసు కూడా నిండకుండానే వీరు ఈ సంపద సృష్టించినట్టు మంగళవారం వెలువడిన 'ది అవెండాస వెల్త్-హురున్ ఇండియా అండర్ 35 లిస్ట్ 2025' నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో రేజన్ సోలార్‌కు చెందిన హార్దిక్ కొటియా అగ్రస్థానంలో ఉండగా వికాస్ గోయల్ (కుకు ఎఫ్ఎం), మిను మార్గరెట్ (బ్లిస్ క్లబ్), రితేష్ అగర్వాల్ (ఓయో, ప్రిజమ్) ఉన్నారు. అలాగే ఇషా అంబానీ (రిలయన్స్ రిటైల్), కావ్య కళానిధి మారన్ (సన్ టీవీ నెట్‌వర్క్), రితిక మోహన్ (గరుడ ఏరోస్పేస్) కూడా ఈ జాబితాలో ఉన్నారు. కాగా హైదరాబాద్‌కు చెందిన ఈక్వల్ వ్యవస్థాపకుడు కేశవ్ రెడ్డి, అవంతీ ఫీడ్స్‌కు చెందిన అల్లూరి వెంకట సంజీవ్, అశీష్ గోయెంకాలతో పాటు మరో ముగ్గురు యువ పారిశ్రామికవేత్తలూ ఉన్నారు. ఈ యువ పారిశ్రామిక దిగ్గజాలందరూ సంపదతో పాటు వ్యవస్థలనూ నిర్మిస్తున్నారని హురున్ ఇండియా నివేదిక కితాబిచ్చింది., ఎంపిక ఇలా: ఈ జాబితా ఎంపిక కోసం కొన్ని నిర్దిష్ట ప్రామాణికాలు పాటించారు. తొలి తరం పారిశ్రామికవేత్తలైతే వారు సృష్టించిన కనీస సంపద విలువ ఐదు కోట్ల డాలర్లకు మించి, అదే వారసత్వ కుటుంబ వ్యాపారమైతే 10 కోట్ల డాలర్లకు మించి ఉండాలని ప్రామాణికంగా నిర్ణయించారు. మరోవైపు సంపద సృష్టితో పాటు ఈ యువ పారిశ్రామికవేత్తలు ఉద్యోగాల కల్పనలోనూ ముందున్నారు. ప్రస్తుతం వీరి కంపెనీల్లో 7.67 లక్షల మంది పనిచేస్తున్నట్టు నివేదిక తెలిపింది. ఇందులో ఇషా అంబానీ (33) నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్‌లో అత్యధికంగా 2,47,782 మంది పని చేస్తున్నారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియోలోనూ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పని చేస్తున్నారు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310